TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-248 | పేజీలు:-4 | శుక్రవారం 25-09-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

# ఏపీ ప్రజలకు అవసరమైన వార్త..
# జనవరి నుండి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని!

8 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంజీవని అమలుపైన ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

8 రాష్ట్రంలోని కుప్పంలో సంజీవని ప్రాజెక్ట్ ను పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్ రిజల్ట్ బాగా రావటంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే పనిలో ఉన్నారు.

8 ముఖ్యంగా సంజీవని ప్రాజెక్ట్ ద్వారా వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ, చికిత్స విధానంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు.

8 ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జనవరి నుంచి సంజీవని ప్రాజెక్టును అమలు చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యల్ని వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభవార్త చెప్పారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంజీవని అమలుపైన ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రాష్ట్రంలోని కుప్పంలో సంజీవని ప్రాజెక్ట్ ను పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్ రిజల్ట్ బాగా రావటంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే పనిలో ఉన్నారు. ముఖ్యంగా సంజీవని ప్రాజెక్ట్ ద్వారా వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ, చికిత్స విధానంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జనవరి నుంచి సంజీవని ప్రాజెక్టును అమలు చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యల్ని వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభవార్త చెప్పారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్ల దగ్గర నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు సంజీవని అమలు కోసం సన్నద్ధమవుతున్నారని చెప్పారు.

# కొత్త సదుపాయాలు ప్రారంభం, అలిపిరి కేంద్రంగా ఇక



} తిరుమలలో భక్తులకు అందుతున్న సదుపాయాల పైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక అంశాలను వెల్లడించారు.

} సాలికట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణ గురించి పలు అంశాలను వివరించారు. - మిగతా 2 లో

} 8 రోజుల్లో 5.76 లక్షల మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేసుకోగా.. రూ 28.94 కోట్లు హుండీ కానుకలు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. గరుడసేవ రోజున

# రేవంత్ రెడ్డికి కవిత నెల రోజుల డెడ్‌లైన్

ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో ఉన్న స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో జరిగిన ఏసీ పేలుడు దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.
ఈ ప్రమాదంలో ఐదుగురు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వ వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని ఆమె మండిపడ్డారు. - మిగతా 2 లో

## ఏపీలో డీఎస్సీ అక్రమాలపై సీబీఐ
# విచారణకు ఆదేశాలివ్వాలని గవర్నర్‌కు వైసీపీ ఫిర్యాదు




ఏపీలో జరిగిన డీఎస్సీ-2025 ఉద్యోగ నియమకాల్లో జరిగిన అక్రమాలపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కలిసి ఫిర్యాదు చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐచే విచారణ జరిపించాలని కోరారు. అదేశిదంగా స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులపై దాడి గురించి కూడా ఫిర్యాదు చేశారుఅంతకు ముందు గ్రేటర్ విశాఖపట్నం నాయకులతో తాడేపల్లిలోని పార్టీకార్యాలయంలో సమావేశమయ్యారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలకు చేస్తున్న మోసాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వైసీపీ హయాంలో ప్రజలకు జరిగిన మేలును గుర్తు చేయాలని సూచించారు. విశాఖ తాగునీటి సమస్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదేవిధంగా విశాఖలో తన కుటుంబ సభ్యులకు అప్పనంగా అప్పగిస్తున్న ప్రభుత్వ భూములపై అలుపెరగని పోరాటం చేయాలని హితబోధ చేశారు.కూటమి పాలనలో జరుగుతున్న అవినీతి ఏ స్థాయికి వెళ్లిందో చెప్పడానికి డీఎస్సీ వ్యవహారమే ఒక నిదర్శనమని పేర్కొన్నారు. అన్యాయానికి పాల్పడుతున్న పోలీసుల వివరాలను డిజిటల్ డైరీలో నమోదు చేయాలని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ డైరీని ఓపెన్ చేస్తామని అన్నారు. టోపీపై ఉండే సింహాలకు మాత్రే తలవంచాలని, చంద్రబాబుకు కాదని పోలీసులకు సూచించారు.

# ఉపాధ్యాయులపై దాడి చేసిన వారితో జగన్.. మీరెవరి వైపు లోకేశ్



« తాను టీచర్ల వైపు, జగన్ రౌడీల వైపు అని వ్యాఖ్య

« వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి,
« రౌడీషీటర్లకు మధ్య సంబంధాలు ఉన్నాయంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు

« సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై దాడికి

« టీచర్లపై దాడి చేసిన వారు జగన్‌తో ఉన్నారన్న లోకేశ్

« నిందితుల ఫొటోలను సోషల్ మీడియాలో విడుదల చేసిన మంత్రి.

« పలువురు రౌడీషీటర్ల పేర్లు బహిర్గతం

« పాల్పడిన పలువురు రౌడీషీటర్లు జగన్‌తో కలిసి ఉన్న
« ఫొటోలను ఆయన బుధవారం రాత్రి తన 'ఎక్స్' ఖాతాలో విడుదల చేశారు. - మిగతా 2 లో

« వైసీపీ నిర్వహించిన ఆందోళన సందర్భంగా - మిగతా

## జగన్ ఇలాకాలో
# చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. వారికి ఇళ్ళ పట్టాలు!




V ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జగన్ ఇలాకా పైన ఫోకస్ చేస్తుంది.పులివెందులలో ప్రజల సమస్యలను పరిష్కరించటంపైన దృష్టి సారిస్తోంది.

V పులివెందుల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పేదలు తమ ఇళ్లపై యాజమాన్య హక్కులు లేకుండా బాధపడుతున్న వారికి శుభవార్త చెప్పేందుకు సిద్ధం అయ్యింది. డీకేటీ భూములు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నా పట్టా లేకపోవడంతో చాలా కాలంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

V ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారి కలను నెరవేర్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది.

V ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ నెల 30న పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు.

V ఆ సందర్భంగా ఈ కాలనీలకు సంబంధించిన లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందించాలని అధికారులు యుద్ధప్రాతిపదికన పని చేస్తున్నారు.

V టీడీపీ నేత బీటెక్ రవి ఆధ్వర్యంలో స్థానిక అధికారులు ఈ పట్టాల పంపిణీ విషయంలో సమావేశమయ్యారు. డీకేటీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి వివరాలు సేకరించేందుకు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

# ఐరాస వేదికగా భారత్ కు ట్రంప్ గుడ్ న్యూస్-యూరప్ రూట్ తో ఇరాన్ కు చెక్..!



V పశ్చిమాసియాలో ఈ ఏడాది చోటు చేసుకున్న ఘర్షణలు ప్రపంచ చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ..

V హోర్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషణ సాగుతోంది. ఇదే క్రమంలో తెరపైకి వచ్చిన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఆర్థిక కారిడార్ కు ఇవాళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించారు.

V పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ఇరాన్ నుంచి ఇంధన మౌలిక సదుపాయాల్ని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్న ఈ భారత్-యూరప్ కారిడార్ పై ఐరాస వేదికగా ట్రంప్ ఆమోదముద్ర వేశారఇరాన్ చేతికి బాబ్ ఎల్-మాండెబ్?

## దసరా రద్దీ వేళ ఏపీ మీదుగా
# రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు - రూట్లు, షెడ్యూల్..!!

1 దసరా రద్దీకి అనుగుణంగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు రూట్లను ఖరారు చేసింది. - మిగతా 2 లో

1 దసరా వేళ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణాలు కొనసాగుతాయి. ప్రధాన మార్గాల్లో రైళ్లల్లో రద్దీ పెరగనుంది. ఇప్పటికే పలు రైళ్లల్లో వెయిటింగ్ లిస్టు కొనసాగుతోంది.




1 దీంతో, ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఈ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రైళ్లు నడిచే మార్గాలతో పాటుగా

## ఏపీ ప్రజలకు అవసరమైన వార్త.. జనవరి నుండి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని!




28 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక సీనియర్ వైద్యులు లేదా అధికారిని సమన్వయకర్తగా నియమించామని చెప్పారు. శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్ణీత వ్యవధిలో నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించామని చెప్పారు. ఇందుకు తగ్గట్టుగానే 104 వాహనాల్ని ఆరోగ్య రథాలు కూడా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య రథాల్లో రక్తంలో చక్కెర, రక్తపోటుతో పాటు కాలేయం, మూత్రపిండాల పనితీరు, రక్తంలోని కొవ్వు పదార్థాలు, రక్తంలోని వివిధ అంశాలు, శరీరంలోని లవణాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 41 రకాల ప్రయోగశాల పరీక్షలను ఉచితంగా అందించనున్నారు. సంజీవని అమలు కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ జిల్లాల అధికారులు, బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, వివిధ హోదాలో ఉన్న అధికారులతో వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ చక్రధర్ బాబు లతో హైబ్రిడ్ సమావేశాన్ని నిర్వహించారు.సంజీవని అమలుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై కార్యదర్శి వీరపాండియన్ , కమీషనర్ చక్రధర్‌బాబు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నివేదించారు. జగన్ ఇలాకాలో చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. వారికి ఇళ్ళ పట్టాలు! ఇదే సమయంలో 104 వాహనాలను సంజీవని ద్వారా జరిగే పరీక్షలకు అనుకూలంగా సిద్ధం చేయడంపై వారి మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విధంగా జనవరి 1 నుంచి సంజీవని ప్రాజెక్టు అమలును పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించేందుకు వీలుగా పకడ్బందిగా కార్యాచరణ చేపడుతున్నట్టు స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డికి కవిత నెల రోజుల డెడ్‌లైన్



ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో ఉన్న స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో జరిగిన ఏసీ పేలుడు దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఐదుగురు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని ఆమె మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రికి వెళ్లిన ఆమె, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ముఖ్యమంత్రి తీరుపై మండిపాటు: నెల రోజుల గడువు ప్రకటనఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను తాను దత్తత తీసుకున్నానని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... గిరిజన, మైనార్టీ వర్గాలకు చెందిన ఐదుగురు పసిపిల్లలు మరణిస్తే కనీసం వచ్చి పరామర్శించడానికి కూడా సమయం కేటాయించకపోవడం అన్యాయమని కవిత విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టిన ఆమె, ప్రభుత్వానికి సరిగ్గా నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాన డిమాండ్లు మరియు భవిష్యత్ కార్యాచరణనిర్ణీత గడువులోగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఆమె లేవనెత్తిన ప్రధాన డిమాండ్లు ఇవే:ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.మారుమూల గిరిజన గూడేలకు నాణ్యమైన రహదారి సదుపాయాలు కల్పించాలి.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలను బహిర్గతం చేయాలి.ఒకవేళ ఆసుపత్రులకు తగిన నిధులు కేటాయించకపోతే, స్థానిక ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున 'ఘెరావ్' ఆందోళన చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వైద్యారోగ్య రంగంలో తీవ్ర నిర్లక్ష్యం: గణాంకాలతో విమర్శలువైద్య రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని కవిత దుయ్యబట్టారు. రిమ్స్ ఆసుపత్రిలో ఏకంగా 150 ఏసీలు ఉన్నప్పటికీ, వాటిని సరిచేయడానికి కనీసం ఒక్క మెకానిక్ కూడా అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. అలాగే, ఆరోగ్యశ్రీ కింద వైద్య శాఖకు చెల్లించాల్సిన సుమారు రూ. 500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల వైద్యసేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆమె ఆరోపించారు.

## ఉపాధ్యాయులపై దాడి చేసిన వారితో జగన్.. మీరెవరి వైపు: లోకేశ్



వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రౌడీషీటర్లకు మధ్య సంబంధాలు ఉన్నాయంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన పలువురు రౌడీషీటర్లు జగన్‌తో కలిసి ఉన్న ఫొటోలను ఆయన బుధవారం రాత్రి తన 'ఎక్స్' ఖాతాలో విడుదల చేశారు. వైసీపీ నిర్వహించిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న హింసకు సంబంధించిన వీడియోలను కూడా ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు.పణుగంటి చైతన్య, ఎస్. సందీప్, ఆవుటు శ్రీనివాసరెడ్డి, బంకా అరుణ్ సహా పలువురి పేర్లను లోకేశ్ ప్రస్తావించారు. దాడికి పాల్పడిన వారు జగన్‌తో కలిసి ఉన్న చిత్రాలను ఆయన సాక్ష్యాలుగా పోస్ట్ చేశారు. జగన్ రౌడీషీటర్ల పక్షాన నిలవగా, తాను మాత్రం ఉపాధ్యాయులు, క్రీడాకారుల పక్షాన నిలబడ్డానని లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల వైపు ఉండాలో, రౌడీల వైపు ఉండాలో ప్రజలే తేల్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## వర్ష బీభత్సం, ఈ జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ - సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..!!



ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. శ్రీకాకుళంతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. శ్రీకాకుళం జిల్లా వణికి పోతుంది. భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రతమతమైంది. ఇప్పటికే ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ పలు కీలక సూచనలు చేసింది. కాగా.. ఇదే సమయంలో అతి భారీ వర్షాల పైన అలర్ట్స్ జారీ అయ్యాయి. దీంతో.. సీఎం చంద్రబాబు అధికార యంత్రాంగానికి కీలక సూచనలు చేసారు. ఏపీలో వాయుగుండం ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కాకినాడ జిల్లాలకు ఫ్లడ్ అలర్ట్ జారీ అయింది. ఈ 7 జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు తగ్గే వరకు జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు నీరు, ఆహారం, వైద్యం, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని.. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను ఒడ్డుకు రప్పించాలని చంద్రబాబు నిర్దేశించారు.కొత్త సదుపాయాలు ప్రారంభం, అలిపిరి కేంద్రంగా ఇక - ఛైర్మన్ బీఆర్ నాయుడు..!! జిల్లా యంత్రాంగానికి తాజా అలర్ట్స్ గడిచిన 24 గంటల్లో 80 ప్రాంతాల్లో 100మిమీకు పైగా వర్షపాతం రికార్డు అయింది. ఆకస్మిక వరదలు పట్ల లోతట్టు ప్రాంత అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచన చేసింది. క్షేత్రస్థాయిలో అధికారులు హైఅలెర్ట్ గా ఉండాలని పేర్కొంది. విశాఖ రూరల్ తులసీనగర్ లో 236మిమీ, మధురవాడలో 218మిమీ, ఎండాడలో 210మిమీ వర్షపాతం నమోదు అయింది. సీతమ్మధారలో 205మిమీ, కాపులుప్పాడలో 202మిమీ, మహారాణిపేటలో 199మిమీ అత్యధిక వర్షపాతం రికార్ అయినట్లు వెల్లడించారు. విజయనగరం జిల్లా కొత్తవలసలో 188మిమీ, విశాఖ పెందుర్తిలో 179మిమీ, బుచ్చిరాజుపాలెం 171మిమీ, పెదగంట్యాడలో 165మిమీ, కొత్తపాలెంలో 163మిమీ వర్షపాతం నమోదు అయింది. కాకినాడ జిల్లా వేలంగిలో 142మిమీ, జగ్గంపేటలో 140మిమీ వర్షపాతం నమోదు అయినట్లు చెప్పారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కొత్త సదుపాయాలు ప్రారంభం, అలిపిరి కేంద్రంగా ఇక - ఛైర్మన్ బీఆర్ నాయుడు..!!



తిరుమలలో భక్తులకు అందుతున్న సదుపాయాల పైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక అంశాలను వెల్లడించారు. సాలికట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణ గురించి పలు అంశాలను వివరించారు. 8 రోజుల్లో 5.76 లక్షల మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేసుకోగా.. రూ 28.94 కోట్లు హుండీ కానుకలు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. గరుడసేవ రోజున భక్తులందరికీ దర్శనం కల్పించామని.. కొత్త సదుపాయాలు అందుబాటులోకి తేవటంతో పాటుగా భవిష్యత్ ప్రణాళికలు ఖరారు చేసినట్లు వెల్లడించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సెప్టెంబరు 15 నుంచి 22వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ప్రపంచం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులకు వాహనసేవలతో పాటు శ్రీవారి మూలమూర్తి దర్శనం కల్పించినట్లు తెలిపారు. ఎనిమిది రోజుల బ్రహ్మోత్సవాల్లో మొత్తం 5.76 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆర్టీసీ ద్వారా తిరుపతి నుంచి తిరుమలకు 13,671 ట్రిప్పుల్లో 3,92,106 మంది, తిరుమల నుంచి తిరుపతికి 13,584 ట్రిప్పుల్లో 4,97,195 మంది భక్తులు ప్రయాణించారు. శ్రీవారి బ్రహ్మోత్సవా ల్లో అత్యంత ముఖ్యమైన గరుడసేవ రోజున తిరుమలకు విచ్చేసిన భక్తులందరికీ దర్శనం కల్పించామని చైర్మన్ తెలిపారు. శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, దుర్లభ్ దర్శన్ వీఆర్ అనుభవం, ఎలక్ట్రిక్ బస్సులు, నందకం యాప్, భక్తుల కోసం గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. ౘాశ్రీంశీ =ముఃు ఏపీలో ఫ్లాష్ ఫ్లడ్స్, అతి భారీ వర్షాలు - సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..!! భక్తుల కోసం కొత్తగా అలాగే మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రూ.90 కోట్లతో తిరుచానూరు ఆలయానికి ఉన్న రోడ్లను అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అలిపిరి సమీపంలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం 50 ఎకరాల్లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తు న్నట్లు తెలిపారు. తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో పచ్చదనాన్ని మరింత పెంపొందించేందుకు వృక్ష గోవిందం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. శ్రీవారి సేవ, శ్రీవారి వైద్యసేవలను మరిం త బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ ఉద్యోగుల హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో లక్షలాది మంది భక్తులకు సేవలందించేందుకు 4,000 మంది శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం 50 మంది వైద్యులు, 150 మంది పారామెడికల్ సిబ్బంది, 16 అంబులెన్సులు అందుబాటులో ఉంచి మెరుగైన వైద్య సేవలు అందించారు. తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## జగన్ ఇలాకాలో చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. వారికి ఇళ్ళ పట్టాలు!



ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జగన్ ఇలాకా పైన ఫోకస్ చేస్తుంది.పులివెందులలో ప్రజల సమస్యలను పరిష్కరించటంపైన దృష్టి సారిస్తోంది. పులివెందుల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పేదలు తమ ఇళ్లపై యాజమాన్య హక్కులు లేకుండా బాధపడుతున్న వారికి శుభవార్త చెప్పేందుకు సిద్ధం అయ్యింది. డీకేటీ భూములు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నా పట్టా లేకపోవడంతో చాలా కాలంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జయమ్మ కాలనీ, రాజారెడ్డి కాలనీల్లో ఉన్నవారితో కలిపి సుమారు నాలుగు వేల కుటుంబాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారి కలను నెరవేర్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ నెల 30న పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆ సందర్భంగా ఈ కాలనీలకు సంబంధించిన లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందించాలని అధికారులు యుద్ధప్రాతిపదికన పని చేస్తున్నారు. టీడీపీ నేత బీటెక్ రవి ఆధ్వర్యంలో స్థానిక అధికారులు ఈ పట్టాల పంపిణీ విషయంలో సమావేశమయ్యారు. డీకేటీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి వివరాలు సేకరించేందుకు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇళ్ళు ఉన్నా డాక్యుమెంట్స్ లో పేరు లేని వారికి కూడా అవకాశం కల్పించనున్నారు. నీటి పన్ను రసీదులు, కరెంట్ బిల్లులు వంటి ఆధారాలు ఉంటే వాటి ఆధారంగా అర్హులకు పట్టాలు జారీ చేయనున్నారు. ఇలా శాశ్వత యాజమాన్య హక్కు వస్తే కుటుంబాలకు చాలా మేలు జరుగుతుంది. బ్యాంకుల నుంచి వ్యాపార రుణాలు, వ్యక్తిగత రుణాలు సులభంగా తీసుకోవచ్చు. పిల్లల ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు కూడా పొందే వీలు కలుగుతుంది.ఇది ఆ నాలుగు వేల కుటుంబాలకు కాస్త భరోసా ఇస్తుంది. ౘాశ్రీంశీ =ముఃు విద్యార్థులకు శుభవార్త.. మీ చదువులకు రూ.2లక్షల వరకు స్కాలర్‌షిప్ ఇవ్వనున్న రిలయన్స్ ఫౌండేషన్! ఈ క్రమంలో వీరికి సెప్టెంబర్ 30 నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి హక్కు పత్రాలు అందించాలని అధికార యంత్రాంగం వేగంగా కదులుతోంది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న పేదలకు ఇది పెద్ద ఊరట అని చెప్పవచ్చు. పేదలకు తమ ఇంటి మీద పూర్తి హక్కు వస్తే వారికి అన్ని విధాలా లబ్ధి జరుగుతుంది.

## ఐరాస వేదికగా భారత్ కు ట్రంప్ గుడ్ న్యూస్-యూరప్ రూట్ తో ఇరాన్ కు చెక్..!





పశ్చిమాసియాలో ఈ ఏడాది చోటు చేసుకున్న ఘర్షణలు ప్రపంచ చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ.. హార్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషణ సాగుతోంది. ఇదే క్రమంలో తెరపైకి వచ్చిన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఆర్థిక కారిడార్ కు ఇవాళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించారు. పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ఇరాన్ నుంచి ఇంధన మౌలిక సదుపాయాల్ని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్న ఈ భారత్-యూరప్ కారిడార్ పై ఐరాస వేదికగా ట్రంప్ ఆమోదముద్ర వేశారఇరాన్ చేతికి బాబ్ ఎల్-మాండెబ్? ట్రంప్ తో పాటు భారత్ కూ ఇక కష్టాలే..! గల్ఫ్ చమురు సరఫరాదారులను, భారతీయ శుద్ధి కర్మాగారాలను, ఉపఖండంతో పాటు యూరప్ లోని వినియోగదారులను కలిపేలా ఈ ఐమెక్ కారిడార్ ను ప్లాన్ చేశారు. ఐమెక్ భారత్ లోని ముంద్రా పోర్ట్ ను సముద్ర మార్గాల ద్వారా యూఏఈలోని ఫుజైరా పోర్ట్ కు కలుపుతుంది. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా సోలార్ పవర్ తో నడిచే రైలు నెట్‌వర్క్ ద్వారా సౌదీ అరేబియా, జోర్డాన్, ఇజ్రాయెల్‌లకు, అక్కడి నుండి హైఫా పోర్ట్ నుండి ఓడల ద్వారా ఐరోపాకు అనుసంధానిస్తుంది. ఈ కారిడార్ హార్ముజ్ జలసంధితో పాటు సూయజ్ కాలువ-ఎర్ర సముద్రాలను బైపాస్ చేయనుంది. దీంతో పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం దీనిపై ఉండదు హౌతీల దెబ్బకు దిక్కుతోచని సౌదీ ..! సీక్రెట్ గా శత్రుదేశం ఇజ్రాయెల్ వద్దకు.! అయితే ఐమెక్ వాస్తవరూపం దాల్చడానికి సౌదీ అరేబియా అబ్రహం ఒప్పందాలలో చేరడమే కీలకం. దీనికి ప్రతిగా అధ్యక్షుడు ట్రంప్ రియాద్‌కు పౌర అణు ఒప్పందాన్ని ప్రతిపాదించి, ఆ దేశానికి 24 బిలియన్ డాలర్ల విలువైన ఎఫ్ 35 యుద్ధ విమానాలను అమ్ముతామని ప్రతిపాదించారు. మరోవైపు సౌదీ అరేబియా.. టర్కీ, పాకిస్తాన్‌లతో రక్షణ ఒప్పందం చేసుకోవడంతో ఐమెక్ ప్లాన్ కు సవాళ్లు తప్పడం లేదు. టర్కీ, పాకిస్తాన్ రెండూ ఇజ్రాయెల్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం పైకి మౌనంగా ఉన్నా.. టర్కీ, పాక్, సౌదీ మక్కా రక్షణ ఒప్పందంపై ఆందోళన చెందుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సౌదీని ఒప్పించి ఐమెక్ కు సహకరించడం ట్రంప్ చేతుల్లోనే ఉంది.

## దసరా రద్దీ వేళ ఏపీ మీదుగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు - రూట్లు, షెడ్యూల్..!!




దసరా రద్దీకి అనుగుణంగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు రూట్లను ఖరారు చేసింది. దసరా వేళ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణాలు కొనసాగుతాయి. ప్రధాన మార్గాల్లో రైళ్లల్లో రద్దీ పెరగనుంది. ఇప్పటికే పలు రైళ్లల్లో వెయిటింగ్ లిస్టు కొనసాగుతోంది. దీంతో, ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఈ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రైళ్లు నడిచే మార్గాలతో పాటుగా టైమింగ్స్ ను అధికారులు వెల్లడించారు. దసరా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని చర్లపల్లి-నర్సాపూర్ మార్గంలో 18 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అక్టోబరు 4నుంచి నవంబరు 29 వరకు ప్రతీ ఆదివారం రాత్రి 10 గంటలకు నర్సాపూర్ నుంచి 07062 ప్రత్యేక రైలు, అక్టోబరు 5నుంచి నవంబరు 30వరకు ప్రతీ సోమవారం రాత్రి 7.30 గంటలకు చర్లపల్లి నుంచి 07063 ప్రత్యేక రైలు బయల్దేరుతాయని అధికారులు వెల్లడించారు. ఈ రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం, పాలకొల్లు స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. నరసాపూర్ - చర్లపల్లి-నరసాపూర్ నడుమ మట్టుత్తం 18 సర్వీసులు నడపాలని నిర్ణయించారు. ౘాశ్రీంశీ =ముఃు నర్సాపురం-అరుణాచలం మధ్య మరో కొత్త ఎక్స్ ప్రెస్ రైలు : రూట్..టైమింగ్స్..!! ప్రత్యేక రైళ్లు - షెడ్యూల్ ట్రైన్ నెంబర్ 07062 నరసాపురం - చర్లపల్లి ఆదివారం రాత్రి 10 గంటలకు బయల్దేరుతుంది. సోమవారం ఉదయం 8.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 04.10.2026 నుండి 29.11.2026 వరకు 9 సర్వీసులు నడుస్తాయి. ట్రైన్ నెంబర్ 07063 చర్లపల్లి - నర్సాపూర్ సోమవారం రాత్రి 7.50 బయల్దేరి మంగళవారం ఉదయం 7.00 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. 05.10.2026 నుండి 30.11.2026 వరకు 9 సర్వీసులు ఉంటాయి. అదే విధంగా నెంబర్ 06021 పోదనూర్ - బరౌని ఆదివారం ఉదయం 06.15లకు బయల్దేరి మంగళవారం మధ్యాహ్నం 01.30 గంటలకు బరౌని చేరుకుంటుంది. 04.10.2026 నుండి 01.11.2026 వరకు 5 సర్వీసులు నడుస్తాయి. రైలు నెంబర్ 06022 బరౌని - పోదనూర్ బుధవారం ఉదయం 10.30 బయల్దేరి శుక్రవారం సాయంత్రం 06.30కి చేరుకుంటుంది. 07.10.2026 నుండి 04.11.2026 వరకు 5 సర్వీసులు నడవనున్నాయి.

## ఏపీ సర్కార్ బంపర్ ఆఫర్..! సోషల్ ఇన్ ఫ్లూయన్సర్లకు నెలకు లక్షన్నర, ఐడీ కార్డు..!



ఏపీలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంప్యానెల్‌మెంట్ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం రూపొందించిన పాలసీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎంప్యానెల్‌మెంట్ ప్రక్రియను సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు త్వరలో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించనున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తులను పరిశీలించి, వివరాలను వెరిఫై చేసిన అనంతరం అర్హత కలిగిన వారికి ×ణ కార్డులను జారీ చేయనున్నారు. ౘాశ్రీంశీ =ముఃు ఏపీలో 4 కొత్త పోలీసు కమిషనరేట్లు- అమరావతి రైతుల కౌలు సవరణ-కేబినెట్ కీలక నిర్ణయాలు..! అలాగే, ఇన్‌ఫ్లుయెన్సర్ల కేటగిరీ, రీచ్, పనితీరు తదితర ప్రమాణాల ఆధారంగా వివిధ కేటగిరీలను రూపొందించి, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో ఇన్‌ఫ్లుయెన్సర్లను భాగస్వామ్యం చేసే విధానానికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా, సమర్థవంతంగా చేరవేయనున్నారు. జగన్ ను కలిసిన బొత్స అనూష..! మజ్జి శ్రీనుకు కౌంటర్ స్ట్రాటజీ ఖరారు..! తాజా విధానం ప్రకారం రాష్ట్రంలో విశ్వసనీయమైన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్‌ను గుర్తించి ధ్రువీకరించే విధానం అమలు చేయనున్నారు. ప్రభుత్వ సమాచార ప్రచారానికి నిబంధనలతో కూడిన ఇన్‌ఫ్లుయెన్సర్ పాలసీ రూపకల్పన జరగనుంది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై వీడియోలు, పోస్టులకు వ్యూస్, ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా ఇన్‌ఫ్లుయెన్సర్స్‌కు కేటగిరీల విభజన జరగనుంది. వీటి ఆధారంగానే వారికి నెలవారీ చెల్లింపులు చేయబోతున్నారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
శుక్రవారం 25-09-2026

# అసౌకర్యాన్ని గుర్తించి ఫ్యాన్లను అందించిన అశ్వంత్ కుమార్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** కూకట్పల్లి హనుమాన్ నగర్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అంగన్వాడి స్కూల్లో ఫ్యాన్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న బి.ఆర్.ఎస్ .వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి. అశ్వంత్ కుమార్ వారికి ఫ్యాన్ అందించడం జరిగింది... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఫ్యాన్ లేక సిబ్బంది చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్నానని అందుకనే వెంటనే వారికి అసౌకర్యం కలగకుండా తన సొంత నిధులతో అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి టీచర్లు మరియు హాస్పిటల్స్ సిబ్బంది

# గాయత్రి నగర్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** గురువారం కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్లో నిర్వహించిన వినాయక నవరాత్రోత్సవాలలో జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు స్వయంగా తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ... "స్వామివారి ఆశీస్సులతో కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవ నిరతిని చాటే ఇలాంటి కార్యక్రమాలను దిగ్విజయం చేస్తున్న నిర్వాహకులకు, భక్తులకు నా హృదయపూర్వక అభినందనలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస గోవిందా, పవన్ కిషోర్ , పులిగొల్లా శ్రీను, జీ .వి. ప్రసాద్, హరి, కేశవరావు, ప్రసన్న అంజనేయులు స్థానిక నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కూకట్ పల్లి ప్రకాష్ నగర్ గణపతి నిమజ్జనం

నిమర్జనానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్పల్లి డి ఐ శేఖర్ రెడ్డి



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** కూకట్పల్లి ప్రకాష్ నగర్ లో విఘ్నరాజా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో వెలసిన బొజ్జ గణపయ్యను తొమ్మిది రోజులు నవరాత్రుతీ పూజలు చేసి పదవరోజు రాత్రి ఘనంగా కూకట్పల్లి ఐడియల్ చెరువులో నిమజ్జనం చేశారు... బ్యాండు మేళాలతో డప్పులతో ఊరేగింపు బ్రహ్మాండంగా సాగిందని కమిటీ సభ్యులు తెలిపారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేగురి మహేందర్, నా రన్ రాజు, నరేందర్, శేఖర్, శ్యామ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల రమేష్, బొట్టు రాజు, బచ్చుల రవి, యువరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మైస్పేస్-2లో గణనాధుడి లడ్డూను కైవసం చేసుకున్న సంధ్యా వెంకట రెడ్డి



**నిజం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** బాచుపల్లిలోని మైస్పేస్-2లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాధుడి లడ్డూ వేలం పాట ఉత్సాహంగా జరిగింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ వేలం పాటలో సంధ్యా వెంకట రెడ్డి రూ.15 లక్షల 10 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. వేలం పాటలో భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొనగా, అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్న సంధ్యా వెంకట రెడ్డికి నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్లో సీఎంఆర్ చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన ఏబీవీ పురం నివాసి లక్ష్మి, భర్త కిషోర్ కి రూ.43,000/- విలువైన సీఎంఆర్ చెక్కును టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, మస్తాన్ రెడ్డి, రంగా మోహన్,వాసు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో సైతం దానం నాగేందర్కు చుక్కెదురు




**నిజం న్యూస్ హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఉప ఎన్నికలకు భయపడి సుప్రీం కోర్టుకు వెళ్ళినా దానం నాగేందర్కు దక్కని ఊరట దానం నాగేందర్ పై అనర్హత వేసిన సుప్రీంకోర్టు మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని తేల్చి చెప్పిన సుప్రీం

# చివరి దశ గణేష్ నిమజ్జనానికి సీఎంసీ సర్వసన్నద్ధం

భక్తుల భద్రత, పారిశుధ్యం, ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి

**నిజం న్యూస్ సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24:** రేపు జరగనున్న చివరి దశ గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని అన్ని నిర్దేశిత నిమజ్జన కేంద్రాల్లో తొలిరోజు నుంచే అవసరమైన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా, సజావుగా, ప్రశాంతంగా జరిగేలా సీఎంసీ సమగ్ర ఏర్పాట్లు చేసింది. 23 సెప్టెంబర్ 2026 నాటికి సైబరాబాద్లో మొత్తం 1,03,149 గణేష్ విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. నిమజ్జన కేంద్రాల్లో నిమజ్జన నిర్వహణ, క్రేన్లు, లైటింగ్, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, భక్తుల రాకపోకలు, భద్రత మరియు క్షేత్రస్థాయి సహాయక చర్యలకు సంబంధించిన ఏర్పాట్లను సీఎంసీ నిరంతరం నిర్వహిస్తోంది. అవసరమైన సిబ్బంది, యంత్రాలు మరియు ఇతర వనరులను అందుబాటులో ఉంచుతూ ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతోంది. పర్యావరణహిత వ్యర్థాల నిర్వహణలో భాగంగా నిమజ్జన కేంద్రాల్లో పూల వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరిస్తున్నారు. సేకరించిన పూలను వేరు చేసి, ఎండబెట్టి, అగరబత్తీలు, ధూపాలు, దీపాలు వంటి ఉపయోగకరమైన ఉత్పత్తులుగా ప్రాసెస్ చేస్తున్నారు. అన్ని నిమజ్జన ఏర్పాట్లు, క్షేత్రస్థాయి కార్యకలాపాలను కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో ఫీల్డ్ బృందాలతో రియల్టైమ్ సమన్వయం చేస్తూ, సమస్యలకు తక్షణ స్పందన అందించేలా చర్యలు చేపడుతున్నారు. చివరి దశ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్, ట్రాఫిక్ పోలీస్ మరియు సంబంధిత అన్ని శాఖలతో సీఎంసీ సమన్వయంతో పనిచేస్తోంది. భక్తుల రాకపోకలు, ట్రాఫిక్, పారిశుధ్యం, భద్రత మరియు ఇతర పౌర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. చివరి విగ్రహం నిమజ్జనం పూర్తయ్యే వరకు సురక్షిత నిమజ్జనం నుంచి బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ వరకు సీఎంసీ ఏర్పాట్లు, పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతాయి.

# నల్లగండ్ల, పటేల్ చెరువు సరస్సుల్లో కొనసాగుతున్న ఎస్ ఎన్ డి పి పనులను పరిశీలించిన సీఎంసీ కమిషనర్



**నిజం న్యూస్ సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ నల్లగండ్ల చెరువు మరియు పటేల్ చెరువు వద్ద కొనసాగుతున్న ఎస్ఎన్ డి పి పనులను ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్, చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. పనుల అమలులో ఎదురవుతున్న మిస్సింగ్ లింకులు, కల్వర్టులు, భూసేకరణ మరియు ఇతర క్షేత్రస్థాయి అవసరాలకు సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించారు. ఆయా ప్రాంతాల్లో పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు. పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన అదనపు అవసరాలకు అనుగుణంగా అదనపు బడ్జెట్ ప్రతిపాదనలను కూడా తదనుగుణంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కొనసాగుతున్న ఎస్ఎన్డిపి పనుల అమలులో అన్ని సంబంధిత బృందాలు సమన్వయంతో పనిచేస్తూ, పెండింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించి పనుల్లో సకాలంలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

# ఎస్ఐఆర్ వేళ కూకట్పల్లిలో ఓట్లపై కొత్త వివాదం

హాస్టల్ విద్యార్థుల వివరాలతో కొత్త ఓటర్ల నమోదుపై వివాదం




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** ఎస్ఐఆర్ ప్రక్రియలో కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు లక్షల తొంభై మూడు వేల ఓట్ల నుండి లక్షా డెబ్భై వేల చెల్లని ఓట్లు దొంగ ఓట్లు తొలగించడంతో ప్రతిపక్ష పార్టీ నేతల్లో వణుకు మొదలైంది. అందుకు గాను తాజాగా కూకట్పల్లి, కెపిహెచ్బి, వసంత్ నగర్, బాలాజీ నగర్, మోతీనగర్ డివిజన్లలో భారీగా దొంగ ఓట్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని సమాచారం.ముఖ్యంగా ప్రైవేట్ హాస్టళ్లలో ఉన్న వారి వివరాలు సేకరించి వారిని కూకట్పల్లి నియోజకవర్గ ఓటర్లుగా నమోదు చేస్తున్న నాయకులు.

# నిమజ్జన కేంద్రాలలో ఏర్పాట్ల పరిశీలన

పరికి, ప్రగతి నగర్ చెరువులలో అత్యవసర సేవల అధికారులతో సమీక్ష




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పరికిచెరువు, ప్రగతి నగర్ చెరువు నిమజ్జన కేంద్రాలలో కొనసాగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి చాముండేశ్వరి. ఈ సందర్భంగా నిమజ్జన కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అత్యవసర సేవల విభాగం అధికారులతో మాట్లాడి అక్కడ చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. నిమజ్జన సమయంలో అవసరమైతే అత్యవసర సేవలు, సిబ్బంది, ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భక్తులు, నిమజ్జనాన్నికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# వినాయక నవరాత్రి అన్నదాన కార్యక్రమాల్లో కాటా సుధా, శశిధర్ రెడ్డి





**నిజం న్యూస్ అమీన్పూర్, ప్రతినిధి, సెప్టెంబర్ 24:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీల్లో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కాటా సుధా, శశిధర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి, బీరంగూడ ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దండు రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శీనుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



గోపరాజు శ్రీనివాసరావుకు ఘనంగా జన్మదిన వేడుకలు



**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మియాపూర్లోని హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ కేక్ కట్ చేసి శ్రీనివాస్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి యాదవ్ శ్రీను అన్నకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింతగా ఎదిగి రాజకీయ రంగంలో మంచి ఉన్నత పదవిని అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్న, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల భాస్కర్ రావు, సుబ్బరాజు, మల్లారెడ్డి, మరియు అల్ డివిజన్ సీనియర్ నాయకులూ, కార్యకర్తలు పాల్గొని గోపరాజు శ్రీనివాస్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన ఎస్ హెచ్ ఓ కు శుభాకాంక్షలు వార్షికోత్సవానికి ఆహ్వానం

భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మర్యాదపూర్వక భేటీ




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** సనత్ నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి. పరుశురాంను భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహించనున్న భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా హౌస్ ఆఫీసర్ పరశురాం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కోశాధికారి నరేష్ కుమార్, సభ్యులు వెంకటేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అశోక్ ముదిరాజ్, పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను రక్షించిన శశికుమార్కు సీపీ డాక్టర్ ఎం. రమేశ్ సన్మానం



**నిజం న్యూస్ సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24:** మైనర్ బాలికను ప్రమాదం నుంచి రక్షించి, నిందితుడిని పోలీసులకు అప్పగించిన శశికుమార్ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేశ్ అభినందించి సన్మానించారు. ఆగస్టు 16న ఓ రెండేళ్ల మైనర్ బాలికపై అత్యాచారానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి నుంచి బాలికను శశికుమార్ ధైర్యంగా రక్షించారు. మార్గంలో వెళ్తుండగా బాలిక అరుపులు విని వెంటనే స్పందించిన శశికుమార్, అక్కడికి చేరుకుని బాలికను సురక్షితంగా రక్షించడంతో పాటు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేశ్ శశికుమార్ను గంగారం చెరువు వద్దకు పిలిపించి శాలువాతో సత్కరించి అభినందించారు. సమయస్ఫూర్తితో స్పందించి చిన్నారిని రక్షించడం అభినందనీయమని, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు. శశికుమార్ చూపిన ధైర్యం, మానవత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకమని సీపీ తెలిపారు.

# గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో సైబరాబాద్ సీపీ డా. యం. రమేష్ పర్యవేక్షణ

– నిమజ్జనం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి






**నిజం న్యూస్ హైదరాబాద్, సెప్టెంబర్ 24:** గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్ గురువారం స్వయంగా పరిశీలించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నార్సింగి నెట్లంపూర్ చెరువు, కోకాపేట చెరువు, అమీన్పూర్ పరిధిలోని రాయసముద్రం లేక్, సాకి చెరువు, పటాన్‌చెరు, చందానగర్‌లోని గంగారం చెరువుతో పాటు నార్సింగి, పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను సీపీ సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. పోలీసులతో పాటు విద్యుత్, రెవెన్యూ, వైద్య, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. నిమజ్జనాలను ఆసరాగా చేసుకుని ఆకతాయితనానికి పాల్పడేవారు, దొంగతనాలకు పాల్పడే ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సీపీ స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా గమనించి, నేరాలకు పాల్పడే వారిని గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జనం పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సీపీ అధికారులను ఆదేశించారు.

# పోలీస్ ఉద్యోగాలకు లక్షల్లో దరఖాస్తులు..!!




నిజం న్యూస్ హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి నోటిఫికేషన్‌లో భాగంగా ఎస్సై, కానిస్టేబుల్ రాత పరీక్షలకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. నవంబర్ 29న ఎస్సై, డిసెంబర్ 20న కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఎస్సై పోస్టులకు 60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేశారు. పీడబ్ల్యూడీ కేటగిరీలో 200 మార్కులకు 60 మార్కులు సాధిస్తే అవకాశముంటుందని అధికారులు తెలిపారు.

# అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు






నిజం న్యూస్ ప్రతినిధి, మేడిపల్లి, సెప్టెంబర్ 24 : మెడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి సుమారు 21:00 గంటలకు, మేడిపల్లి, పి అండ్ టి కాలనీలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కమ్మన్ రోడ్డులో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడ ఉన్న వ్యక్తిని ఆపి, డీజే నిర్వహణకు సంబంధించిన అనుమతి గురించి విచారించారు. అనుమతి లేకుండా డీజే నిర్వహిస్తున్న వ్యక్తిని ప్రవీణ్ కుమార్, తండ్రి పేరు: విశ్వనాథ్, వయస్సు: 34 సంవత్సరాలుగా గుర్తించారు. సదరు వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించాడు. ఈ విషయమై మేడిపల్లి పోలీసులు కేసు క్రైమ్ నెంబర్ 1371/26 నమోదు చేసి, అనుమతి లేకుండా వినియోగిస్తున్న డీజే యాంప్లిఫైయర్ ఈక్వయిప్మెంట్ ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

# యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలోఇంద్రపాలనగరంను సందర్శించారు




ఉమ్మడి నల్లగొండ జిల్లా నిజాం న్యూస్ సెప్టెంబర్ 24 భూతం శ్రీకాంత్ రిపోర్టర్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రాచీన సామ్రాజ్య రాజధానియైన ఇంద్రపాలనగరం ను సందర్శించారు. క్రీస్తు శకం నాలుగవ శతాబ్ది కాలంలో ఎంతో వైభవంగా వెలుగొందిన ఇంద్రపాల నగర ప్రాంతం గత వైభవాన్ని ఒకసారి నెమరు వేసుకొని అప్పటి చారిత్రక కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోనే కాక భారతదేశ వ్యాప్తంగా ఉన్న అనేక చారిత్రక కట్టడాలను, సుప్రసిద్ధ ప్రదేశాలను విద్యార్థులు సందర్శించడమే కాకుండా వాటి పట్ల అవగాహన పెంపొందించుకొని, గత పాలకుల వైభవాన్ని, పరిపాలనా విధానాన్ని, ప్రజల సంస్కృతిని, భౌగోళిక స్థితిగతులను అధ్యయనం చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ చారిత్రక కట్టడాలను, సుప్రసిద్ధ ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, విష్ణుకుండినుల రాజధానియైన ఇంద్రపాలనగరంలోని శిథిలమైన కట్టడాలు గత వైభవాన్ని గుర్తు చేస్తున్నాయని, పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి. కరుణాకర్, అధ్యాపకులు అమర్, నరేష్, రాంబాబు, కిరణ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలో రేట్లు తగ్గుతాయ్‌లే



## ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంకేతాలు ముగిసిన పదవీకాలం

## నా హయాంలో ఆర్థిక మంత్రిత్వ శాఖతో సమన్వయంతో ముందుకెళ్లానని వెల్లడి

రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు తగ్గేందుకు వీలుందన్న సంకేతాలి చ్చారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్‌గా పదవీ విరమణ చేస్తున్న శక్తికాంత దాస్. సుదీర్ఘకాలం పాటు రెపోరేటు స్థిరంగానే ఉంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దాస్ పలుకులు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. ఇక తన హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య మంచి సంబంధాలే కొనసాగాయని ఆయన తెలిపారు. ఆర్బీఐ గవర్నర్‌గా మంగళవారంతో ఆయన పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గడిచిన ఆరేండ్లుగా కేంద్రం, ఆర్బీఐ నడుమ సఖ్యతతో కూడిన వాతావరణమే ఉన్నట్టు, సమన్వయంతో ముందుకెళ్లినట్టు చెప్పారు. ఈ క్రమంలోనే ఇందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ఉన్నతాధికారులు, ఆర్బీఐ సిబ్బంది, వ్యాపార–పారిశ్రామిక వర్గాలు, బ్యాంకర్లకు దాస్ కృతజ్ఞతలు తెలిపారు.

### క్లిష్ట పరిస్థితులు..

ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి దాస్‌కు క్లిష్ట పరిస్థితులే ఎదురయ్యాయి. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. రిటైర్మెంట్ అనంతరం 2018 డిసెంబర్‌లో మూడేండ్లకుగాను ఆర్బీఐ 25వ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతోనే మోదీ సర్కారు దాస్‌ను తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే మరో మూడేండ్లు ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. ఈ సమయంలో కరోనా, జీడీపీ పతనం, ద్రవ్యోల్బణం విజృంభణ, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, మిడిల్‌ఈస్ట్ ఉద్రిక్తతలు వంటి అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలోనే గత ఏడాది ఏప్రిల్ నుంచి వరుసగా 11 ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లో స్థిరంగానే ఉంచారు. ఆర్థిక వ్యవస్థను, బ్యాంకింగ్ రంగాలను డిజిటలైజ్ చేయడంలోనూ దాస్ కీలకపాత్ర పోషించారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) దిశగా కూడా అడుగులు పడ్డాయి.

### అత్యధిక డివిడెండ్లు...

ఊర్జిత్ పటేల్ హయాంలో కేంద్రంతో ఆర్బీఐకి దెబ్బతిన్న సంబంధాలను దాస్ పునరుద్ధరించగా.. గొడవకు కారణమైన ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను సైతం చాకచక్యంగా ఖజానాకు తరలించగలిగారు. అంతేగాక తన హయాంలో కేంద్రానికి అత్యధిక డివిడెండ్లనూ ముట్టజెప్పారు. గడిచిన ఆరేండ్లలో రూ.6,61,024 కోట్లను అందించారు మరి. గత ఆర్థిక సంవత్సరంలోనే రికార్డు స్థాయిలో రూ.2,11,000 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించారు. ఇక ఆర్బీఐకి కొత్తగా వస్తున్న గవర్నర్ సంజయ్ మల్హోత్రా అనుభవజ్ఞుడని, ఆయన సారథ్యంలో ఆర్బీఐ మరింత బలపడగలదన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా దాస్ వ్యక్తం చేశారు. ఇదిలావుంటే దేశ ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిదనిపిస్తే దాన్నే చేస్తామని సంజయ్ మల్హోత్రా అన్నారు. బుధవారం ఆయన ఆర్బీఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.

### దాస్ ఇంకా ఏమన్నారంటే?..

వడ్డీరేట్లపై నిర్ణయం అంత సులువేమీ కాదు. వృద్ధిరేటు పతనానికి రెపోరేటు ఒక్కటే కారణం అనుకోవద్దు.

యెస్ బ్యాంక్ సంక్షోభం ఆర్బీఐకి మరింత పర్యవేక్షణ అవసరమని గుర్తుచేసింది. అందుకే గతంతో పోల్చితే పెరిగింది.

ఆర్బీఐ వంటి ఓ పెద్ద సంస్థలో ఎప్పుడూ చేయాల్సిన పని మిగిలే ఉంటుంది. పూర్తి చేయాల్సిన పరీక్షలు ఉంటూనే ఉంటాయి.

భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైనది, స్థితిస్థాపకత కలిగినది. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల్ని గట్టిగా ఎదుర్కోగలదు.

సైబర్ సెక్యూరిటీ ముందుకెళ్లాలంటే మరింత శ్రద్ధ అవసరం. ఫిన్‌టెక్ రంగంపై రిజర్వ్ బ్యాంక్ కఠినంగా ఉందన్న భావనలు సరికావు.

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన కార్లు ధర తెలిస్తే షాకవుతారు







ప్రపంచవ్యాప్తంగా కార్లను ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కార్లలో కూడా రకాల మోడళ్లు ఉంటాయి. చాలా మంది ఈ కార్ల కొనుగోలుపై దృష్టి సారిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచంలో చాలా బలమైన, శక్తివంతమైన కార్లు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కార్లు మీకు తెలుసా? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, ఎత్తైన కార్ల గురించి తెలుసుకుందాం.. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారు. ఈ కారు ధర 205 కోట్ల రూపాయలు. ఇది ఖరీదైన కారు అయినప్పటికీ, ఇది చాలా పరిమిత మోడళ్లు మాత్రమే ఉంటాయి. ఈ నాలుగు సీట్ల కారు చాలా రాయల్‌గా కనిపిస్తుంది. ఈ కారు రూపాన్ని ఇష్టపడని వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఈ కారు 5 సెకన్లలో 100 %ఎజూష్ట్ర% వేగాన్ని అందుకుంటుంది. ఈ కారులో అనేక ఫీచర్స్ ఉంటాయి. అందుకే ఈ కార్లు చాలా ఖరీదైనవి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇంత ఖరీదైన కారు ఉన్నప్పటికీ, చాలా మంది దానిని కొనడానికి ఇష్టపడతారు.

ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారు. ఈ కారు ధర 205 కోట్ల రూపాయలు. ఇది ఖరీదైన కారు అయినప్పటికీ, ఇది చాలా పరిమిత మోడళ్లు మాత్రమే ఉంటాయి. ఈ నాలుగు సీట్ల కారు చాలా రాయల్‌గా కనిపిస్తుంది. ఈ కారు రూపాన్ని ఇష్టపడని వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఈ కారు 5 సెకన్లలో 100 %ఎజూష్ట్ర% వేగాన్ని అందుకుంటుంది. ఈ కారులో అనేక ఫీచర్స్ ఉంటాయి. అందుకే ఈ కార్లు చాలా ఖరీదైనవి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇంత ఖరీదైన కారు ఉన్నప్పటికీ, చాలా మంది దానిని కొనడానికి ఇష్టపడతారు.

1 / 5



ఇది ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన కారు కూడా. ఈ కారు 2019లో విడుదలైంది. ఈ కారు ధర 132 కోట్ల రూపాయలు. ఈ కారును బ్లాక్ కలర్ కార్ అని కూడా పిలుస్తారు. ఈ కారు గరిష్ట వేగం గంటకు 420 కి.మీ.

ఇది ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన కారు కూడా. ఈ కారు 2019లో విడుదలైంది. ఈ కారు ధర 132 కోట్ల రూపాయలు. ఈ కారును బ్లాక్ కలర్ కార్ అని కూడా పిలుస్తారు. ఈ కారు గరిష్ట వేగం గంటకు 420 కి.మీ.

2 / 5

ఇది ప్రపంచంలో మూడవ అత్యంత ఖరీదైన కారు. దీని ధర రూ.125 కోట్లు. ఈ కారు లుక్ చాలా హెవీగా ఉంది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 335 కి.మీ. ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కి.మీ. ఇది ప్రపంచంలో మూడవ అత్యంత ఖరీదైన కారు. దీని ధర రూ.125 కోట్లు. ఈ కారు లుక్ చాలా హెవీగా ఉంది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 335 కి.మీ. ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కి.మీ.

3 / 5




రోల్స్ రాయిస్ స్వెప్‌టైల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా పరిగణిస్తారు. ఈ కారు చాలా విలాసవంతమైనది. ఈ కారు చాలా సినిమాల్లో ఉపయోగించారు. ఈ కారును తయారు చేసేందుకు కంపెనీకి ఐదేళ్లు పట్టింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కి.మీ.

రోల్స్ రాయిస్ స్వెప్‌టైల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా పరిగణిస్తారు. ఈ కారు చాలా విలాసవంతమైనది. ఈ కారు చాలా సినిమాల్లో ఉపయోగించారు. ఈ కారును తయారు చేసేందుకు కంపెనీకి ఐదేళ్లు పట్టింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కి.మీ.

4 / 5

బుగట్టి సెంటోడీసీ కారు కూడా తక్కువేమీ కాదు. ఈ లగ్జరీ కారు ధర 64 కోట్ల రూపాయలు. ఈ కారు వేగం గంటకు 420 కి.మీ. బుగట్టి సెంటోడీసీ కారు కూడా తక్కువేమీ కాదు. ఈ లగ్జరీ కారు ధర 64 కోట్ల రూపాయలు. ఈ కారు వేగం గంటకు 420 కి.మీ.

# ఎలక్ట్రిక్ మార్కెట్‌కు ప్రధాన అడ్డంకి ఇదే లేకుంటే టాప్ గేర్ లో విక్రయాలు



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ పుంజుకుంది. ఆ విభాగంలో విడుదలైన కార్లు, స్కూటర్లను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. మండుతున్న పెట్రోలు ధరల నుంచి ఉపశమనం పొందటానికి ఇవి ప్రత్యామ్నాయంగా మారాయి. అనేక కంపెనీలు ఎలక్ట్రిక్ విభాగంలో వాహనాలను విడుదల చేస్తున్నాయి. వీటి విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో స్థాయికి తగిన విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం జరగడం లేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో అమ్మకాలు జరుగుతున్నా, మిగిలిన వాహనాలతో పోల్చితే తక్కువగానే ఉంటున్నాయి. దీనికి గల కారణాలను తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ఇటీవల బాగా పెరిగింది. కానీ మొత్తం పాసింజర్ వాహనాల పరిమాణంతో పోల్చితే చ్ఛాలా తక్కువగానే ఉంది. ఇక్కడ ఎలక్ట్రిక్ కార్ల కంటే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలే ఎక్కువ. కార్లు కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. వాహనాల విక్రయాలలో ఈవీలు 2023లో చైనాలో 30 శాతం, యూనైటెడ్ స్టేట్స్ లో 10 శాతం ఉన్నాయి. కానీ మన దేశంలో కేవలం ఆరు శాతం మాత్రమే కావడం గమనార్హం. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం.. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు దారులకు చార్జింగ్ అతి పెద్ద సమస్యగా మారింది. మన దేశంలో 2024 ఫిబ్రవరి నాటికి 12,146 పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అంటే 125 ఈవీలకు కేవలం ఒక స్టేషన్ మాత్రమే అందుబాటులో ఉంది. అయితే చైనాలో పది ఈవీలకు, అమెరికాలో 20 ఈవీలకు ఒక స్టేషన్ ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. దీంతో మన దేశంలో చాలామంది తమ ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ కోసం హోమ్ చార్జింగ్ సొల్యూషన్లపైనే ఆధారపడుతున్నారు. సాధారణంగా పెట్రోలు నడిచే వాహనంలో ఇంధనం పోయించుకుని రాకపోకలు సాగించవచ్చు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలు పనిచేయాలంటే వాటికి చార్జింగ్ అవసరం. వీటిని చార్జింగ్ చేయడానికి కొంత సమయం పడుతుంది. మన దేశంలో పబ్లిక్ చార్జర్లు తొందరగా లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. పరిమిత గ్రిడ్ కనెక్టివిటీ, నిర్వహణ ఆలస్యం కారణంగా కొన్ని తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. చార్జింగ్ విషయానికి వస్తే దేశంలో సగటు ఈవీ చార్జింగ్ సమయం 90 నుంచి 120 నిమిషాల వరకూ ఉంటుంది. అదే ప్రపంచంలోని పలు దేశాలలో ఇది 30 నుంచి 60 నిమిషాలు మాత్రమే ఉంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద వాహన మార్కెట్‌గా మన దేశం పేరుపొందింది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహీంద్రా, మారుతీ సుజుకీ, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటారు, హ్యుందాయ్, కియా తదితర కంపెనీలు వివిధ మోడళ్లను విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో టాటా మోటార్స్ దే ఆధిపత్యం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా లాంగ్ రేంజ్ బ్యాటరీలను డెవలప్ చేయాలి. మరింత తక్కువ ధరకు ఉత్పత్తి కొనసాగించాలి. చార్జింగ్ నెట్ వర్క్ ను పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయకుండా విస్తరించాలి.